RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 || సంచిక : 66 || గుంటూరు || ఆదివారం, మే 05, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12



# రాజకీయం ఊసరవెల్లి.. చంద్రబాబు

- బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపే
- చంద్రబాబు మేనిఫెస్టో మాయలు గుర్తున్నాయా?: సీఎం జగన్
- "రైతన్నల కోసం ఆర్‌బీకే వ్యవస్థ పనిచేస్తోంది
- ఏ గ్రామానికి వెళ్లిన గ్రామ సచివాలయం కనిపిస్తోంది
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాం
- "వెనుకబాటుకు గురైన వారి రిజర్వేషన్లు తొలగించడం కరెక్టేనా?
- ఆరునూరైనా ముస్లింలకు రిజర్వేషన్లు ఉండి తీర్సాలిందే.
- మళ్లీ ముస్లింల కోసం చంద్రబాబు డ్రామాలు ఆడుతున్నాడు
- చంద్రబాబు చేసేవన్నీ మాయలు.. కుట్రలు
- అబద్ధాలతో, తప్పుడు ప్రచారాలతో చంద్రబాబు దిక్కుమాలిన రాజకీయాలు
- చంద్రబాబు మాటలు నమ్మొద్దు...
- రాబోయే రోజుల్లో ఈ చట్టం గొప్ప సంస్కరణ అవుతుంది: సీఎం జగన్
- ప్రజలకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ఈ చట్టం ఉద్దేశమని సీఎం వెల్లడి


**చిత్తూరు/నెల్లూరు/హిందూపురం**

"ఈ ఎన్నికలు.. ఐదేళ్ల భవిష్యత్.. జగన్‌కు ఓటేస్తే.. పథకాలు కొనసాగింపు.. పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మధ్యాహ్నం పలమనేరు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మరో 9 రోజుల్లో కురుక్షేత్ర మహా సంగ్రామం జరగబోతుందన్నారు. "పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే.. కొండచిలువ నోట్లో తలపెట్టినట్లే. చంద్రబాబును నమ్మితే మళ్లీ చంద్రముఖి నిద్ర లేస్తుంది. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. రూ.2 లక్షల 70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించాం. 59 నెలల్లోనే 2 లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను నెరవేర్చాం. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మార్చాం. పిల్లల చదువుల కోసం అమ్మఒడితో ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చాం. మహిళల పేరిట 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇచ్చాం. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావించాం" అని సీఎం జగన్ చెప్పారు

"రైతన్నల కోసం ఆర్‌బీకే వ్యవస్థ పనిచేస్తోంది. ఏ గ్రామానికి వెళ్లిన గ్రామ సచివాలయం కనిపిస్తోంది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచాం. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క మంచిపనైనా గుర్తుకొస్తుందా?. మన ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు ఎప్పుడైనా ఇచ్చారా అని అడుగుతున్నా.. 14 ఏళ్లు సీఎంగా చేశాను అంటాడు చంద్రబాబు. ఇలాంటి చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు అబద్ధాలు, మోసాలతో వస్తున్నాడు" .

# మీ భూమి మీది కాదు

- ఈ నల్ల చట్టంతో జాగ్రత్త
- ప్రజలను చూసి ఎండ కూడా భయపడిపోతోందన్న టీడీపీ అధినేత
- కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఖాయమని వెల్లడి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో మీ భూమి సైకో గుప్పిట్లో ఉంది అంటూ వ్యాఖ్యలు
- ఈ ముఖ్యమంత్రి ఎవరి కోసం పనిచేస్తున్నాడంటూ చంద్రబాబు ధ్వజం
- ఇతడేసే ఎంగిలి మెతుకులతో మనం బతకాలా? అంటూ ఆగ్రహం




**దర్శి/నూజివీడు**

ప్రకాశం జిల్లా దర్శిలో నిర్వహించిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. 46, 47 డిగ్రీల మండుటెండలో కూడా ప్రజలు తరలివచ్చారని, దర్శి ప్రజలను చూసి ఎండ కూడా భయపడుతోందని అన్నారు. దర్శి యువతలో ఉత్సాహం పొంగిపొర్లుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు నాయకులు తక్కువగా ఉన్నా, టీడీపీకి ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలిచింది కార్యకర్తలేనని స్పష్టం చేశారు. ఇవాళ దర్శిలో ఎక్కడ చూసినా పసుపు మయం అయిపోయిందని, దీనికి అదనంగా జనసైనికులు అని వివరించారు. జనసైనికులు ఉత్సాహం చూస్తుంటే కడుపు నిండిపోతోందని చంద్రబాబు తెలిపారు. అంతేగాకుండా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా ఉన్నారు.... మూడు పార్టీలు కలిసిన తర్వాత ఇంకెవరైనా ఇక్కడ మనుగడ సాగిస్తారా... అటు కేంద్రం, ఇటు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఖాయం అని అన్నారు. మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు లోక్ సభ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, మాగుంట ఒంగోలులో ఒక బ్రాండ్ అని తెలిపారు. అలాంటి వ్యక్తిని కాదని సైకో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను తీసుకువచ్చాడని విమర్శించారు. మీకు స్మగ్లర్ కావాలా, బ్రాండ్ కావాలా తేల్చుకోవాలని సూచించారు. ఇక దర్శి నుంచి

## జగన్‌కు ఓటేస్తే మీ ఆస్తులపై హక్కు వదిలేసుకున్నట్టే

- కృష్ణా జిల్లా గుడివాడలో వారాహి విజయభేరి సభ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి ప్రజలను హెచ్చరించిన జనసేనాని
- ఈ చట్టం వల్ల... భూములపై లోన్ తెచ్చుకునే అవకాశం ఉండదని వెల్లడి
- ప్రజల ఆస్తులు గాల్లో దీపాలుగా మారిపోతాయని వ్యాఖ్యలు



**కృష్ణా**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కృష్ణా జిల్లా గుడివాడలో నిర్వహించిన వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగంలో ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి ప్రజలను హెచ్చరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకొచ్చారని విమర్శించారు. ఈ చట్టం వల్ల... మన భూములపై కనీసం లోన్ తెచ్చుకునే అవకాశం కూడా ఉండదని, ఎందుకంటే, భూముల ఒరిజినల్ పత్రాలు ప్రభుత్వం అట్టిపెట్టుకుంటుందని వివరించారు. ప్రజల భూములపై ప్రజలకు హక్కు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ఇది జగన్ భూదోపిడీ విధానం అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ముందు పట్టాదారు

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరి ఆస్తి ఎవరు లాక్కోగలరు?



- మా భూమి మాది కాకపోతే మరెవరిది రామోజీ..?
- "ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే, ఇలాంటి తప్పుడు కూతలు, రాతలు.
- భూ వివాదాల్లో, దళారులు, లిటిగెంట్లకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ చట్టం
- ప్రస్తుతం ఈ చట్టం కోర్టు పరిధిలో ఉంది.. రాష్ట్రంలో అమల్లో లేదు
- వక్రబుద్ధి, క్రిమినల్ మైండ్‌తో ఉన్నవారే, ఈ చట్టాన్ని వెపన్‌గా వాడుకుంటున్నారు
- ఎన్నికల తర్వాత ఈ దుష్ప్రచారం చేసే కూటమి నేతలెవరూ ప్రజలకు కనిపించరు"

## జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు



- జగన్ మానసిక స్థితి గురించి భయమేస్తోంది... అందుకే ఓ అద్దం పంపుతున్నా
- చంద్రబాబుతో చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారని నిలదీత
- చంద్రబాబు చెబితే కాంగ్రెస్ లో చేరానా? అంటూ ఆగ్రహం
- మరి చంద్రబాబు చెబితేనే జగన్ కోసం పాదయాత్ర చేశానా?
- జగన్ కు చంద్రబాబు పిచ్చి పట్టుకున్నట్టుందని ఎద్దేవా
- నా ప్రశ్నకు జగన్ మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి: వైఎస్ షర్మిల
- తండ్రి పేరుని సీబీఐ ఛార్జిషీటులో చేర్పించింది జగనేనన్న ఏపీసీసీ
- మూడు కోర్టుల చుట్టూ తిరిగి చేర్చించినందుకే పొన్నవోలుకు ఏఏజీ పదవి ఇచ్చారని ఆరోపణ

**కడప**

ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారంటూ ఆయన సోదరి, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. కడపలో ఆమె మాట్లాడుతూ, తనపై జగన్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుతో నేను చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారు అంటూ నిలదీశారు. చంద్రబాబుతో ఈ వైఎస్సార్ బిడ్డ చేతులు కలిపిందని నిరూపించాలని సవాల్ విసిరారు. "చంద్రబాబు చెబితే నేను కాంగ్రెస్ లో చేరానని అంటున్నారు. మరి ఆనాడు చంద్రబాబు చెబితేనే జగన్ కోసం

